# గులాబి నవ్వింది

## పాత్రల పరిచయం

సంతోషం - కథా నాయిక

వాళ్ళు నలుగురూ ఆమెకు నాలుగు పేర్లు పెట్టారు
'కాలేజీ బ్యూటీ'
'లోన్ స్టార్'
'తోటకూర కాడ'
'రాం ములగ పండు'

ప్రొఫెసర్ అందాలు - లెక్చరరు  అతని పేరు ఎవరికీ తెలియదు  ఇది కుర్రాళ్ళు పెట్టిన పేరు  సంతకం మాత్రం విడివిడిగా పి  ఎ  అని వుంటుంది

అతన్ని గూర్చి పూర్వరంగంలో కథానాయిక ఉవాచ
'ఆఁ ! ఎర్రగా పుర్రగా వుంటాడ్లే'
వాళ్ళు నలుగురూ అతనికి నాలుగు పేర్లు పెట్టారు
'ప్రమాదం'
'అపాయం'
'భయంకరం'
'బడుద్దాయి'

దుర్వార్త - ఒకటో తరగతి

ఇతన్ని గూర్చి వాళ్ళు నలుగురూ ఒకే ఒక్క అమూల్యాభి ప్రాయాన్ని ప్రకటించారు

'జెస్టు కుర్రాడు '

వాళ్ళు నలుగురు – నలుగురూ బి ఏ నాలుగోతరగతి కథా గాయిక వీళ్ళ క్లాసు మేటు

వాళ్ళ పేర్లు

'నీరసం'

'బద్ధకం

'ఉసూరు రావు'

'హుషారు రావు

## తొ లి ప లు కు లు

ఏప్రెల్లో పరీక్షలు అయిపోయాయి ఇంక వేసవి సెలవులు

వాళ్ళు నలుగురూ రేపో ఎల్లుండో పోతారు
ఇళ్ళకి

పాపం వాళ్ళు పరీక్షల్లో మహా పడ్డారు
శ్రమ

ఇప్పుడు తాఫీగా గట్టిగా తీసుకుంటున్నారు
రెస్టు

వాళ్ళు నలుగురూ క్లోజ్ జూనియర్ ఫ్రెండ్ దుర్వార్త ఒకే రూంలో వుంటున్నారు

ఆరూంని వాళ్ళు లాడ్జి అన్నారు అందుకు తగ్గట్టు ఒక పేరు పెట్టారు హేపీ లాడ్జి

ఈపేరు పెట్టడానికి కారణం దుర్వార్తకి తెలుసు

కథానాయిక పేరు సంతోషం కావటమే

వాళ్ళు నలుగురూ ఆమెను ఒంటరిగా ఒక్కదాన్ని చేసి ప్రేమించి పారేస్తున్నారని దుర్వార్త ఆమె విషయంలో జాలి తలుస్తాడు

లాడ్జి ప్రక్కనే పార్కువుంది

పార్కులో గులాబీ తీగెలు వున్నాయి

బద్ధకం కొంచెం లావుగా కళ్ళు మూస్తూ తెరుస్తూ వుంటాడు

నీరసం నడుంలో నొప్పితో ఆవులిస్తూ మగతగా వుంటాడు

ఉసూరు రావు ఎవళ్ళకయినా మేలుజరిగితే కుళ్ళుకుంటాడు ఏడుస్తాడు

హుషారు రావు ఉత్సాహంగా సన్నగా బారుగా చింత మల్లె లాగా వుంటాడు

## కథా ప్రారంభం

దుర్వార్త వార్తాహరుడు లాగా చారుడులాగా పరుగెత్తుకుంటూ వచ్చి లాడ్జి ముందాగాడు

తలుపు తట్టాడు తీసివుంది నెట్టి కోటలోకి ప్రవేశించాడు

కెంపు కాట్టుమీద కూర్చుంటూ కిర్రుమనే ధ్వనిలో జయభేరి మ్రోగించాడు

వాళ్ళు నలుగురు యుద్ధవీరులులాగా కూర్చున్నారు

'ఏమిటిరా ప్రమాదం ?' బద్ధకం

'అవును ప్రమాదం !' దుర్వార్త

'ఏమిటరా అపాయం ?' నీరసం

'అవును అపాయం !' దుర్వార్త

'ఏమిటరా అది ?' ఉసూరురావు

'అవును భయంకరం !' దుర్వార్త

'ఏమిటి నీముఖం ?' హుషారురావు

'అవును బడుద్ధాయి !' దుర్వార్త

'నువ్వు చెప్పేదేమిటి ?' హుషారు

'రాం ముసుగ పంతు !'

'ఏమిటీ ?' ఉసూరు

'తోట కూర కాడ'

'ఏమి కేమిటీ ?' బద్ధకం

'లోన్ స్టార్'

'ఏంటీ ?' నీరసం

'కాకేజీ బ్యూటీ'

దుర్వార్తకు దుడుకు తగ్గింది యుద్ధం జరగటానికి గల కారణాలు విడమర్చి చెప్పినట్లు ! విషయం వివరంగా చెప్పాడు

ప్రొఫెసరు అందాల్ని సంతోషం ఆటోగ్రాఫు రాయించుకుంటూ క్రీగంటితో చూచింది

నాలుగు కళ్ళూ మాట్లాడుకొన్నాయి
వాళ్ళ నలుగురూ కోపంగా లేచారు
'కాదు'
'లేదు'
'కాక పోలేదు'
"లేక పోలేదు"
దుర్వార్త చెప్పాడు
'నిజం'
వెళ్ళిపోయాడు ఎక్కడికో అలజడి తగ్గింది
మధ్యాహ్నం
భోజనాలు పూర్తయ్యాయి
పార్కులోంచి కమ్మని వాసనలు గాలిలో తేలి తేలి వస్తున్నాయి

వాళ్ళు నలుగురు అలా నిర్లిప్తంగా కూర్చున్నారు
పగటి కలలు కంటున్నాడొకడు
సంతోష సంబంధమైన సంగతులు తల్చుకుంటున్నాడింకొకడు

జరగవలసిన కార్యక్రమ మాలోచించుకుంటున్నాడు వేరొకడు

గుండెల నిండా సంతోషాన్ని ప్రేమిస్తూ పడుకున్నాడు మరొకడు

బద్ధకం బద్ధకంగా ఆవులించాడు
నీరసం నీరసంగా కునుకులో పడ్డాడు

ఉసూరురావు వక్కపొడి తెచ్చుకునేందుకు బయటికి పోయాడు

హుషారు రావు సిగరెట్టు ముట్టించి అల్లా ఆలోచనల్లో ఇరుక్కుపోయాడు

మహా దూకుడుగా దుర్వార్త రూంలోకి దూసుకు వచ్చాడు

యుద్ధ ప్రకటన చేశాడు

'సంతోషం ప్రొఫెసర్ అందాన్ని చూచి నవ్వింది

'నవ్విందా' సిగరెట్టు పారేశాడు హుషారు రావు

ఉద్రేకాన్ని బద్ధకం నీరసాల నీరసం తత్తరపోయి లేచి కూర్చున్నారు

'నవ్విందీ?' వస్తూనే వక్కపొడి పారేసుకున్నాడు ఉసూరు రావు

'నవ్వింది కామాలు, లేకపోతే అబద్ధం చెప్పిందాకా వీడి కేమి టవసరం?' బద్ధకం పెద్దగా పలికాడు

'నవ్వకపోతే వీడికేమన్నా నోరు దూలా!' చిన్నగా వాగాడు నీరసం

'సంతోషాన్ని నేను ప్రేమించాను హుషారు రావు నెమ్మదిగా పలికాడు

'నేనేనా తక్కువ తిందీ? సంతోషాన్ని నేనూ ప్రేమించాను' ఉసూరురావు కాస్త హుషారుగా పలికాడు

"నేను అలా ఇలా ప్రేమించాననా? అల్లా టప్పాగా కాక సామాన్యంగా కాదు బ్రహ్మాండంగా అసామాన్యంగా ప్రేమించాను నా ప్రేమ అసమంజసం" నీరసం

“నీది బోడి ప్రేమ నా ప్రేమ దివ్యమైంది నేను దిట్టంగా ప్రేమించాను నా ప్రేమ నిఖార్సయింది దేవతలకు తప్ప, నా ప్రేమ మానవుల వల్ల తేలదు అమానుషం ”

బద్ధకం

దుర్వార్త ఒక్క మాటతో మలిపేశాడు పైవాదాల్ని నిలువునా ఖండించాడు అడ్డంగా పరాస్తం చేసి పారేశాడు

“మీ రెవ్వరూ ఆ మెని నిజంగా ప్రేమించలేదు ”

“ఏయ్”

“ఏమిట్రా”

“ఏమిట్రా అది”

“ఏమిట్రా నువ్వు వాగేది”

“నామాట అందరికీ కంటగింపుగానే వుంది ఆమె అశ్ని చూచి నవ్వటం దాకా వస్తే మీలో ఏ మాత్రం చైతన్యం లేదు ఆమెనుగూర్చి మీలో ఒక్కడు కూడా విచారించలేదు

ఇదే పరిస్థితిలో నేనేవుంటే ఏడ్చి ఏడ్చి, కొల్ల కొల్లగా కన్నీరు కార్చేవాణ్ని, మీలో ఒక్కడైనా ఒక గిద్దెడు కన్నీరు కార్చాడా? పోనీ అరగిద్ద కన్నీరు ఒలకబోయగలడా? నేనంటే కోపంగానీ ”

బద్ధకంలో చైతన్యం వచ్చింది

“సోలడు”

నీరసంలో హుషారు పుట్టింది

“తవ్వెడు”

ఉసూరు రావు మూంచి వూపుతో లేచాడు

"మూనేడు"

హుషారురావు సర్రున పైకి లేచాడు

"అద్దేడు"

బర్రున బయటికి పరుగెత్తాడు దుర్వార్త ఏమిటో అని లాడ్జి అదిరిపోయింది

పావుగంట తరవాత రూం తలుపులు నెట్టుకొని లోపలికి దూకాడు దుర్వార్త

"ఏం వార్తలు ?" బద్ధకం

"ఏం సంగతులు ?" నీరసం

"ఏం విశేషాలు ?" ఉసూరురావు

"ఏమిట్రా అవన్నీ ?" హుషారురావు

సోల, తన్వ, మూనిక, అడ్డ అక్కడ పడేశాడు జేబు లోంచి ఫొటో తీశాడు సంతోషం కాలేజీ వెయిటింగు రూం మెట్లెక్కుతున్నప్పుడు స్టాఫ్ రూంలోంచి ప్రొఫెసర్ అందాల్ని చూస్తుండగా తీసిన ఫొటో

బద్ధకం చూచి దిగాలు పడిపోయాడు

నీరసం నీరుగారిపోయాడు

ఉసూరురావు గుండె ఆగిందనుకున్నాడు

హుషారురావు హృదయం పగిలిందనుకున్నాడు

దుర్వార్త ముందుకు దూకాడు ఫొటోలు పట్టుకొని అందాలు నిలచివున్న భాగం చించాడు

బద్ధకం అందుకొని
"నా హృదయ దేవత"
నీరసం తీసుకొని,
"నా హృదయ రత్న సింహాసనా సేన"
ఉసూరురావు హుషారుగా నీరసం దగ్గర్నుంచి చిరిగిన
ఫోటోని అందుకున్నాడు

నీరసం తూలిపోయాడు

హుషారురావు ఉసూరురావు దగ్గర్నుంచి టకీమని
ఫోటో ముక్కను పట్టుకు గుంజాడు ఉసూరు దిగాలు పడి
క్రింద పడ్డాడు చిరిగిన ఫోటో మరి రెండు ముక్కలయింది

దుర్వార్త మళ్ళీ రంగం మీదికి వచ్చాడు సైనికుల్ని
ఉత్సాహ పరిచే సైన్యాధిపతిలాగా పలికాడు ఇవాళ
వాళ్ళిద్దరూ కాలేజీ వెయిటింగు రూం దగ్గర చాలాసేపు
ఏమిటో మాట్లాడుకున్నారు

నలుగురికీ దుఃఖం ముంచుకొచ్చింది

హుషారురావు వీరుడు లాగా కొలపాత్రల దగ్గరకు
నడిచాడు అడ్డుపుచ్చుకున్నాడు వెలవెలా పోయాడు

ఉసూరురావు సైనికుడు లాగా మానిక పుచ్చు
కున్నాడు తెలతెలా పోయాడు

నీరసం టకీమని తవ్వ అందుకున్నాడు తత్తరపోయాడు
బద్ధకం మెల్లగా సోల అందుకున్నాడు బిత్తర
పోయాడు

దుర్వార్త టేబిల్ ఫీల్డులోకి వచ్చాడు చరచరా తలుపు మూసి, గడియ వేసి, ఒక్కొక్కడి కళ్ళదగ్గర కర్చీఫులు సరిచేస్తున్నాడు

ఏడ్చి ఏడ్చి బొళుక్కు బొళుక్కున చేతిగుడ్డమీద కన్నీరు కారుస్తున్నాడు హనుమాయరావు

ఆగి, ఆగి, కన్నీటితో తడసిన కర్చీఫులు కొలపాత్రలో క్రమాంగంగా ఆఫీసు దుర్వార్త సహాయంతో హనుమాయ పిండుతున్నాడు అందరూ అదే కార్యక్రమం అవలంభించారు

"ఇంక కంటో కన్నీరు లేదు" హనుమాయరావు పలుకు

"అంతేతే !" ఊస్మాగురావు మారు పలుకు,

"మరి అంతేకాక" నీరసం అనుమానపు జవాబులోని ప్రశ్న

"అవును మరి అంతేకాక ?" తప్పించుకునే ఆలోచన

నలుగురూ ముఖాలు కడుక్కున్నారు

దుర్వార్త కొల పాత్రల్ని చూశాడు

అర్ధ సగం నిండింది

మానిక సగం వరకు నిండింది

తవ్వ సగం లోపుగా నిండింది

సోల సగానికి బాగా తక్కువగా నిండింది

దుర్వార్త తుర్రున బైటికి పోయాడు

క్లైమాక్సు

నలుగురూ కాఫీలు తాగుతున్నారు

దుర్వార్త వచ్చాడు వార్త తెచ్చాడు

"సంతోషం, అందాలు సినిమాకి పోయారు"

"సైకిల్సు మీద వెళదాం" దుర్వార్త రొప్పాడు

"హుషార్" ఎలిచాడు ఉసూరురావు

"ఉసూర్" పలికాడు హుషారురావు

"బయల్దేరు" చెప్పాడు ఉసూరు

"బయల్దేరాను" కదిలాడు హుషారు

జట్కా ముందు పోతోంది

వెనుక సైకిల్స్ పోతున్నాయి

దుర్వార్త, ఉసూరు, హుషారు సైకిల్సమీద వున్నారు

సంతోషం జట్కా వెనకవుంది కనిపించింది

ముందు భాగంలో ఎవరో మగాడు వున్నాడు ముఖం కనిపించలేదు అందాలే అయి వుండాలి అనుకున్నారు

రూంకి తిరిగి వచ్చారు

"సంతోషం ప్రొఫెసరు అందాలుతో పిక్చరుకి చెక్కేసింది" వస్తూనే ఎలికాడు ఉసూరు

బధ్ధకాల బధ్ధకం బధ్ధకంగా లేచాడు
నీరసాల నీరసం నీరసంగా దొర్లాడు

హుషారురావు టర్కీ టవలు అందుకున్నాడు ముగ్గురూ లేచి మరి మూడు కండువాలు పుచ్చుకున్నారు

ఏడ్పు మొదలు!

ఒక్క బిగ్రున గుక్కతిప్పకుండా ఏడ్చాక వాళ్ళ నలుగురు హుసాకు టర్కీ టవలు అద్దలో పిండాడు అందరూ వాళ్ళ వాళ్ళ పాత్రల్లో కండువాలు ఎండారు

అద్దలో పిండుతూ "కన్నీరు మిగల్లేదు" హుసాకు

మానికలో పిండుతూ "ఇంకా కన్నీరు ఉందేమో' ఉసూరు

తవ్వాలో పిండుతూ "కన్నీరుంది" నీరసం

సోలలో పిండుతూ "కన్నీరు లేకపోవటమేమిట ?" బద్ధకం

దుర్వార్త కొలపాత్రలు తిలకించాడు
అద్ద నిండింది
మానిక నిండినట్లే!
తవ్వ నిండలేదు
సోల వెలితి వుంది,

ఏడ్వట మాగి పోయింది వీళ్ళు అలసి నిద్రపోయారు దుర్వార్త ఎక్కడికో వెళ్ళిపోయాడు

### ఉపసంహారం

సాయంకాలం

ఐదుగంటలు

నలుగురూ నిద్రలేచారు

మధ్యాహ్నం

జట్కాలో సంతోషం వుంది ముందు కూర్చుంది మగాడే కాని అందాలో కాదో చూడాలి

హుషారురావుకి కోర్కె కలిగింది

హుషారు, ఉసూరు ఇద్దరూ సినిమా వదిలే సమయానికి హాలు దగ్గరకు చేరుకున్నారు

సంతోషం వస్తుంది ప్రక్కన మగాడు వున్నాడు
మగాడు "అక్కా ఇవాళే వెళదాం" అన్నాడు
సంతోషం 'సరేలే అంది
జట్కా ఎక్కారు
జట్కాలో సంతోషానికి ఉసూరు హుషారు కనిపించారు
సంతోషం నవ్వింది
ఎవర్ని చూచో ? ఎందుకో ? ? ఏమో ! ! !

"ఈ దుర్మార్గాడిని " చర్రున సైకిలెక్కి తుర్రున తొక్కుకుపోయాడు ఉసూరురావు

ముఖం వికసించింది సర్రున సైకిలెక్కి జర్రున దాటిపోయాడు హుషారురావు

అడ్డ, మానిక, తవ్వ సోల పుచ్చుకొని ప్రక్కనున్న పార్కులోకి గోడ దూకిపోయాడు హుషారురావు

నీరసాల నీరసం నీరసంగా నీరసించాడు
బద్ధకాల బద్ధకం బద్ధకంగా బద్ధకించాడు
గులాబి మొక్కకు కొలపాత్రల్లోని కన్నీరు పోశాడు
అది ఒక పువ్వు పూసి అనుగ్రహించింది పువ్వు పుచ్చుకొని, గోడదూకి రూందాటి రోడ్డు మీదికొచ్చాడు హుషారురావు

పువ్వుతో అమ్మాయిల హాస్టలుకి పోయాడు సంతోషం వెళ్ళిపోయిందని వార్త,

హుషారు రావు స్టేషనుకు వచ్చాడు

రైలు బైలు దేరింది ACC NO 2922

పరుగెత్తుకెళ్ళి, సాగిపోతున్న రైలెక్కాడు

అది ఆడవాళ్ళ కంపార్టుమెంటు అయినా లోపలికి పోయాడు, వీడుడు హుషారురావు సంతోషం ఒకమూల కూర్చుని వుంది 894-8133
KOL

సంతోషాన్ని చూశాడు హుషారురావు

హుషారుని చూచింది సంతోషం

అతన్ని చూస్తూ ఆమె కిలుక్కున నవ్వింది

ఆమెను చూస్తూ నవ్వుతూ తలవంచుకొని నవ్వుతున్న పువ్వును చూచుకొన్నాడు 04 12-50

ఖీమాగా, హుషారుగా, ఉత్సాహంగా, తలెత్తాడు

" గులాబి నవ్వింది "

— ○ —